ఆంధ్రజ్యోతి | హైదరాబాద్ ● శనివారం 5 జూలై 2025

www.andhrajyothy.com

## సుస్థిర అభివృద్ధే లక్ష్యంగా..

# ఇంజనీరింగ్‌కు కొత్త సిలబస్

- జేఎన్‌టీయూ వీసీ కిషన్ కుమార్ రెడ్డి
- కొత్త అకడమిక్ రెగ్యులేషన్స్‌పై ముగిసిన కసరత్తు
- మొత్తం 164 క్రెడిట్లు.. అందులో 160 వస్తే చాలు
- తక్కువ గ్రేడ్ లేదా ఫెయిలైన సబ్జెక్టుల నుంచి 4 క్రెడిట్‌ల వరకూ మినహాయింపు
- పాస్ కాకపోతే రెగ్యులర్ సబ్జెక్టులు తీసుకోవచ్చు

హైదరాబాద్ సిటీ, జూలై 4 (ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్ విద్యలో సుస్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను చేరుకునేందుకు వీలుగా జేఎన్‌టీయూహెచ్ కొత్త అకడమిక్ (ఆర్25) రెగ్యులేషన్స్‌ను రూపొందించింది. వీటిపై వర్సిటీ ప్రాంగణంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న జాయింట్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్మన్ల సమావేశం శుక్రవారం ముగిసింది. కొత్త అకడమిక్ రెగ్యులేషన్స్‌లో కీలక అంశాలను వర్సిటీ వీసీ టి.కిషన్‌కుమార్ రెడ్డి మీడియాకు వెల్లడించారు. వర్సిటీ పరిధిలోని నాన్ అటానమస్ అఫిలియేటెడ్ కళాశాలలకు తాజా (ఆర్25) నిబంధనలు 2025-26 విద్యా సంవత్సరం నుంచి అమల్లోకి వస్తాయని, అటానమస్ హోదా కలిగిన కళాశాలలకు.. ఈ నిబంధనలను మార్గదర్శకంగా తీసుకొని కోర్సు నిర్మాణాలను, సిలబస్‌ను అనుమతించదగిన పరిమితుల్లో మార్చుకునే సౌలభ్యం ఉందన్నారు.

### ఆర్25 నిబంధనల్లో ప్రధాన అంశాలివీ..

బీటెక్ ప్రోగ్రామ్‌కు 164 క్రెడిట్‌లు అవసరం. అయితే, విద్యార్థులు తక్కువ-గ్రేడ్ లేదా ఫెయిలైన సబ్జెక్టుల నుంచి 4 క్రెడిట్‌ల వరకు (ల్యాబ్‌లు, సెమినార్‌లు, ప్రాజెక్ట్‌లు లేదా ఇంటర్న్‌షిప్‌లు మినహా) మినహాయింపు పొందవచ్చు. పరిశ్రమ-సంబంధిత నైపుణ్యాల కోసం ప్రత్యేకంగా ల్యాబ్ కోర్సులను ప్రవేశపెడుతున్నారు.

- మల్టిపుల్ ఎగ్జిట్-మల్టిపుల్ ఎంట్రీ (ఎంఈఎంఈ) ఆప్షన్‌లో భాగంగా విద్యార్థులు సెకండియర్ సంవత్సరం తర్వాత అన్ని కోర్సులూ ఉత్తీర్ణులై 2 అదనపు క్రెడిట్లతో బయటకు వెళ్లిపోవచ్చు. అయితే.. ఆరు వారాల వృత్తిపరమైన కోర్సు/ఇంటర్న్‌షిప్ చేయాల్సి ఉంటుంది. ఎగ్జిట్ కోసం రెండో సంవత్సరం రెండో సెమిస్టర్ ప్రారంభంలోనే ఆప్షన్ ఇచ్చుకోవాల్సి ఉంటుంది. ఏడాది తర్వాత.. గరిష్ఠంగా ఐదేళ్లలోపు తిరిగి మూడో సంవత్సరంలో చేరడానికి అనుమతిస్తారు.
- విద్యార్థులు ఒక సెమిస్టర్ ముందుగానే మూక్ కోర్సుల కోసం నమోదు చేసుకోవచ్చు. ఒకవేళ మూక్ కోర్సులు పాస్ కాలేని పక్షంలో రెగ్యులర్ సబ్జెక్టులను తీసుకోవచ్చు.
- రెగ్యులర్ ఇంజినీరింగ్ సబ్జెక్టులతో పాటు బీటెక్ విద్యార్థులు మొత్తం 3 క్రెడిట్‌లు కలిగిన నాలుగు తప్పనిసరి సబ్జెక్టులను చదవాల్సి ఉంటుంది. వాటికి ఈ ఏడాది నుంచి క్రెడిట్స్ వర్తింపజేయాలని నిబంధనల్లో పొందుపరిచారు. ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ సబ్జెక్టులకు క్రెడిట్‌లు ఒక్కొక్కటి చొప్పున, జెండర్ సెన్సిటైజేషన్, భారత రాజ్యాంగం సబ్జెక్టులకు 0.5 క్రెడిట్‌లు చొప్పున ఇస్తారు.
- అనివార్య పరిస్థితుల కారణంగా విద్యార్థి ఏదైనా మిడ్‌టర్మ్ (ఇంటర్నల్) పరీక్షకు హాజరుకాని పక్షంలో.. కంప్యూటర్ ఆధారిత పరీక్షకు (సీబీటీ) హాజరుకావచ్చు.
- వివిధ కారణాల వలన విద్యాసంవత్సరం కోల్పోయి, తిరిగి ప్రవేశం (రీ-అడ్మిషన్) పొందిన విద్యార్థులు తమ చదువును కొనసాగించేందుకు వీలుగా సమానమైన సబ్జెక్టుల కోసం లుకప్ టేబుల్‌ను బోర్డ్ ఆఫ్ ఛైర్‌పర్సన్లు రూపొందిస్తారు.
- ఇప్పటివరకూ కంప్యూటర్ సైన్స్‌లోనే మైనర్ డిగ్రీలను అందించారు. ఇకపై సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ వంటి వాటిలోనూ మైనర్ ప్రోగ్రామ్స్ అందుబాటులోకి రానున్నాయి.
- ఇంటర్న్‌షిప్‌లు, పరీక్షల ప్రణాళిక కోసం ప్రైవేటు కళాశాలలు, జేఎన్‌టీయూ అకడమిక్ క్యాలెండరుకు అనుగుణంగా తమ క్యాలెండరును రూపొందించుకోవాలి.
- స్టార్టప్ సంస్కృతి, వ్యాపార ఆలోచనలను ప్రోత్సహించడానికి రెండో సంవత్సరంలో ఇన్నోవేషన్ అండ్ ఆంత్రప్రెనర్‌షిప్ కోర్సును ప్రవేశపెడుతున్నారు.

---

## రాష్ట్రంలో యూకే వర్సిటీల ఆఫ్ క్యాంపస్‌లు

### ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి

యూకేకు చెందిన విశ్వవిద్యాలయాల ఆఫ్-క్యాంపస్‌లను తెలంగాణలో ఏర్పాటు చేసేందుకు గల సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేస్తున్నామని తెలంగాణ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి తెలిపారు. శుక్రవారం ఉన్నత విద్యామండలి కార్యాలయాన్ని సందర్శించిన యూకే తెలుగు రాష్ట్రాల డిప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్ ఓవెన్ బృందంతో ఆయన సమావేశమయ్యారు. ఈసందర్భంగా యూకే-తెలంగాణ వర్సిటీల మధ్య సహకారం, విద్యార్థులు, అధ్యాపకుల మార్పిడి కార్యక్రమం, వర్సిటీలు సంయుక్తంగా అందించే సమీకృత డిగ్రీ కోర్సులు, డ్యుయల్ డిగ్రీ కోర్సులపై వారితో చర్చించారు. కార్యక్రమంలో మండలి వైస్‌ఛైర్మన్ ఎస్.కె.మహమూద్, కార్యదర్శి శ్రీరామ్ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు శనివారం జులై 5, 2025

# ఆర్జీయూకేటీల్లో బాలికల హవా!

- మొత్తం 1,690 సీట్లలో 1,225 వారికే
- సగం సీట్లు దక్కించుకున్న ఐదు జిల్లాల విద్యార్థులు



బాసరలో జాబితా విడుదల చేస్తున్న ఇన్‌ఛార్జి ఉపకులపతి గోవర్ధన్, ఓఎస్‌డీ మురళీదర్శన్ తదితరులు

బాసర, (ముథోల్), న్యూస్‌టుడే: రాష్ట్రంలోని రెండు ఆర్జీయూకేటీల్లోని మొత్తం 1,690లో సీట్లలో సగానికి పైగా ఐదు జిల్లాల విద్యార్థులే దక్కించుకున్నారు. అందులోనూ 72% సీట్లను బాలికలే పొందడం విశేషం. ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సులో భాగంగా పీయూసీ ప్రథమ సంవత్సరంలో చేరేందుకు పదో తరగతి మార్కుల ఆధారంగా ఎంపికైన విద్యార్థుల ప్రాథమిక జాబితాను శుక్రవారం వర్సిటీ ఇన్‌ఛార్జి ఉపకులపతి గోవర్ధన్, ఓఎస్‌డీ మురళీదర్శన్ విడుదల చేశారు. అయితే, సాయంత్రం 6 గంటల వరకు జాబితా అధికారిక వెబ్‌సైట్‌లో కనిపించకపోవడంతో తల్లిదండ్రులు, విద్యార్థులు అసౌకర్యానికి గురయ్యారు.

✦ నిర్మల్ జిల్లా బాసర ఆర్జీయూకేటీలో 1,509, మహబూబ్‌నగర్‌లోని కొత్త ప్రాంగణంలో 181 సీట్లకు ఎంపికైన వారి జాబితాను వెల్లడించారు. ఎంపికైన వారిలో బాలికలు 1,225 మంది(72%), బాలురు 465 మంది(18%) ఉన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారికే 88% సీట్లు దక్కాయి. నిజామాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబాబాద్, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు చెందిన విద్యార్థులు ఏకంగా 889 మంది ఎంపికయ్యారు.

జిల్లాల వారీగా: నిజామాబాద్ జిల్లా నుంచి 297 మంది, సంగారెడ్డి 222, కామారెడ్డి 128, మహబూబాబాద్ 125, రాజన్న సిరిసిల్ల 117, మెదక్ 78, జగిత్యాల 66, కరీంనగర్ 59, రంగారెడ్డి 59, పెద్దపల్లి నుంచి 51 మంది విద్యార్థులు సీట్లు దక్కించుకున్నాయి. నిజామాబాద్ తొలిస్థానంలో, ఒకటే సీటు వచ్చిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా చివరి స్థానంలో నిలిచాయి.

### ఎంపికైన టాప్ విద్యార్థులు వీరే..

బాసర ప్రాంగణం: గడ్డం వర్షిక(590) సంగారెడ్డి, వడ్ల గాయత్రి(588) సంగారెడ్డి, హమీల్పూర్ ద్రుశిక(586) సంగారెడ్డి, అనగందుల వర్షిణి(586) జగిత్యాల, తోట రక్షిత(586) నిజామాబాద్.

మహబూబ్‌నగర్ ప్రాంగణం: హర్షిత(574) సంగారెడ్డి, నిహారిక(572) నారాయణపేట, శ్రీవిద్య(570) నిజామాబాద్, హాజీబేగం(569) సంగారెడ్డి, మొహమ్మద్ గులాం సాధిక్(568) జనగామ.

### ఆగస్టు 4 నుంచి తరగతులు ప్రారంభం

ఆర్మీ, ఎన్‌సీసీ, క్రీడా, దివ్యాంగులు తదితర ప్రత్యేక కేటగిరీల విద్యార్థులకు ధ్రువపత్రాల పరిశీలన పూర్తయిందని ఇన్‌ఛార్జి ఉపకులపతి తెలిపారు. ప్రాథమికంగా ఎంపికైన వారికి బాసరలో ఈ నెల 7, 8, 9 తేదీల్లో తొలివిడత కౌన్సెలింగ్ నిర్వహిస్తామని, ఆగస్టు నాలుగు నుంచి తరగతులు ప్రారంభం అవుతాయన్నారు.



గ్యారెత్‌ను సన్మానించి స్వాగతం పలుకుతున్న బాలకిష్టారెడ్డి, చిత్రంలో పీయూశ్, నలినీ, మహమూద్, వెంకటేశ్

# హైదరాబాద్‌లో 'యూకే' క్యాంపస్‌ల ఏర్పాటుకు ఆసక్తి

ఈనాడు, హైదరాబాద్: ఎన్నో రంగాలకు కేంద్ర బిందువుగా ఉన్న హైదరాబాద్‌లో యూకేలోని విశ్వవిద్యాలయాలు తమ ఆఫ్ క్యాంపస్‌ల ఏర్పాటుకు ఆసక్తిగా ఉన్నాయని బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్ గ్యారెత్ విన్ ఓవెన్ తెలిపారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి, ఉపాధ్యక్షుడు ఎస్‌కే మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్ తదితరులతో సమావేశమై తెలంగాణ, యూకేలోని విద్యాసంస్థలు కలిసి పనిచేసేందుకు ఉండే మార్గాలపై చర్చించారు. తెలంగాణ నుంచి పెద్దసంఖ్యలో ఉన్నతవిద్య కోసం యూకేకు వస్తున్నారని, అక్కడి వర్సిటీలు ఇక్కడ ఆఫ్ క్యాంపస్‌లు ఏర్పాటు చేయాలని భావిస్తున్నాయని గ్యారెత్ తెలిపారు. సమావేశంలో బ్రిటిష్ హైకమిషన్ బృందంలోని సీనియర్ టెక్నాలజీ సలహాదారు పీయూశ్, పొలిటికల్ ఎకానమీ సలహాదారు నలినీ రఘురామన్ తదితరులు పాల్గొన్నారు.

# 7న ఐసెట్ ఫలితాలు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించిన ఐసెట్ ఫలితాలను ఈ నెల 7న విడుదల చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు ఐసెట్ కన్వీనర్, మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య రవి రాష్ట్ర ఉన్నత విద్యామండలికి సమాచారమిచ్చారు. ఆ రోజు మధ్యాహ్నం 3.30 గంటలకు ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఫలితాలను వెల్లడిస్తారు.

THE NEW INDIAN EXPRESS
TELANGANA
HYDERABAD
SATURDAY 05.07.2025

# British envoy seeks tie-up with TG higher edu institutions

ENS @ Hyderabad

GARETH Wynn Owen, the British Deputy High Commissioner to Telangana and AP, visited the Telangana Council of Higher Education (TGCHE) on Friday and met its Chairman, Professor V Balakista Reddy, to explore potential collaborations between higher education institutions in the UK and Telangana. The meeting holds significance in light of TGCHE's ongoing initiatives to globalise higher education.

During the discussion, a wide range of subjects was covered, including potential tie-ups between UK and Telangana universities for joint certification of selected programmes, collaborative online education initiatives, faculty and student exchange programmes and joint research projects.